# త్యాగమయి

**మందరపు పద్మ, లలిత**

గీత సాయంకాలం జనతాలో వస్తున్నది. సుధాకర్ గీతరాకకోసం ఎంతో ఆనందంతో, ఆత్రుతగా ఎదురుచూస్తున్నాడు. స్టేషనుకు వెళ్ళేందుకు సిద్ధమవుతున్నాడు.

ప్రమీల సుధాకర్ హడావుడిచూసి ముఖం ముడుచుకుంది. అసలు ఆడబడుచు వస్తుందంటేనే ఆవిడకు అదోలా వుంటుంది.

సుధాకర్ నీలిరంగుషర్టు వేసుకుని, దాని మీద చుక్కచుక్కల నెక్ టై వేసుకుంటూ హుషారుగా ఈలవేస్తున్నాడు.

ప్రమీల సుధాకర్ వంక తిరిగి చూడకుండానే "ఏమిటో అంత సరదా! చెల్లెలు వస్తున్నదంటే మహారాణిగారు వచ్చినట్లే. స్టేషనుదాకావెళ్ళి అవిసినంత ఆహ్వానించి తీసుకరకపోతే కొంపలు మునిగిపోతాయా ఏం? ఏమీ తెలియని అమాయకురాలా, ఏమన్నానా? తనొక్కతే రాలేదూ?" అంది.

సుధాకర్ చటుక్కున ఈలఆపేసి నిశ్చబ్దంగా నిలబడ్డాడు. ప్రమీలకు గీతనుచూస్తే అం[త] పడదెందుకనో! లోకంలో ఆడవాళ్ళంతా ఆడబడుచుల పట్ల ఇలాగే వుంటారా? లేక ప్రమీల ఒక్కతేనా?

"అదేమిటి ప్రమీలా! అలా అంటావు? చెల్లెలంటే ప్రేమవుండటం తప్పా? అందులోనూ పుట్టెడు గర్భశోకంతో మనింటికి వస్తున్నది. స్టేషనుకెళ్ళి ఇంటికి తీసుకొచ్చినంతలో తప్పేం? నీకు ప్రియమైనవాళ్ళు వస్తుంటే నువ్వుమాత్రం అలా చెయ్యవా? మొన్న మీ స్నేహితురాలు హేమ వస్తుంటే నువ్వు టాక్సీచేయించుకుని మరీ వెళ్ళావుగా?"

ప్రమీల సుధాకర్ కేసి చురచుర చూసింది. "అవును మరి! మీ కళ్ళకు మా హేమా, మీ గీతా ఒక్కలా కన్పిస్తున్నారన్నమాట. ఆవిడెవరో అనుకుంటున్నారు కాబోలు పాపం! కలెక్టరుగారిభార్య! నా స్నేహితురాలవటంచేత మన యింటికి వచ్చిందికాని కాళ్ళా, వేళ్ళాపడి ప్రతిమాలితే వచ్చేరకంకాదు హేమ తనైనా కొత్త కాబట్టి తీసుకురావల్సివచ్చింది కాని...ఈవిడకేం! అన్నిమాటు అటూ, ఇటూ తిరుగుతూనే వుంటుందాయె! ఆవిడ వచ్చినప్పుడల్లా స్టేషనుచుట్టూ తిరిగి వస్తుండండి. పాపం! మీకంత ప్రేమగా వుంటే మధ్య నాకేంపోయింది."

సుధాకర్ ప్రమీల మాటలు లక్ష్యపెట్టకుండా ముస్తాబు పూర్తికానిచ్చుకుని బయలుదేరాడు.

ప్రమీలకు అగ్గిమీద గుగ్గిలం వేసినంత పనయ్యింది.

"ఇంతప్రేమగల అన్నయ్య దొరకటం ఆ చెల్లెలి అదృష్టం, నామాట వినకపోతే పోయారుగాని నాలంటికి వచ్చేరైలు మీ చెల్లెలు వస్తున్నదని ఈరోజు రెండింటికే రాదులెండి. మరేమంత హడావుడి పడిపోనక్కరలేదు" అంది.

సుధాకర్ గేటుతలుపులు తీసి వెళ్ళిపోయాడు. ప్రమీలకు కళ్ళవెంట నీళ్లు కారిపోతున్నాయి. ఛీ! ఏం పుట్టుక పుట్టింది తను! ఈరోజుల్లో అందరూ పెళ్ళాన్ని దేవతలాగ నెత్తిమీద పెట్టుకుని పూజిస్తుంటే ఈయన తన మాటలైనా లక్ష్యపెట్టడేం? అందరూ పెళ్ళాన్ని, ఎంత ప్రేమగా చూస్తారు? ఈయన చెల్లెలో, చెల్లెలో అని ఇలా అఘోరిస్తాడేం? గీత వస్తున్నదంటే చాలు అతని ఆరాటం ఇంతా ఇంతా కాదు. అది చూస్తేనే తనకు ఒళ్ళు మండిపోతుంది. చీటికి, మాటికి వచ్చిపోయేవాళ్లకు ఈ ఆహ్వానాలేమిటి? ఊళ్ళోకి వచ్చినవాళ్ళు స్టేషను దగ్గరనుంచి యింటికి రాలేరూ? ఏం విడూరం! రాలేకపోతే ఏడవనీ! అ సమావంఇదేనా ఏం పని! చెప్పితే బుద్ధుండాలిగాని ఎవరేం చేస్తారు"

గీత ఇంట్లో కాలుపెట్టేసరికి రామం వచ్చి అత్తయ్య కాళ్ళుచుట్టేశాడు. సరోజ ఓ ప్రక్కగా నిలబడ్డది. గీత రామాన్ని ఎత్తుకుని ముద్దుపెట్టుకుంది: సరోజ చేతిలోనూ, రాము చేతిలోనూ రెండు మిఠాయి పొట్లాలు పెట్టింది. ప్రమీలను చూసి నవ్వుతూ పలకరించింది. "ఏం వదినా? కులాసాగా వున్నావా?"

"కులాసాకేం తక్కువ గీతా? మాలాంటి వాళ్ళకు భగవంతుడు ఆయుస్సు ఎక్కువే పోస్తాడు," అంది ప్రమీల.

గీత పకాలున నవ్వింది: "అదేమిటమ్మా వదినా! కులాసాగా వున్నావా అని అడిగితే, అంత వేదాంతం ఒలకబోస్తావుదేమి కమ్మా?"

గీత తనపెట్టె తెరచి రామానికి, సరోజకి తను తెచ్చిన ఆటవస్తువులన్నీ బయటకు తీసి చూపిస్తున్నది. ప్రమీల లోపలకు వెళ్ళిపోయింది.

గీత స్నానంచేసి బట్టలు మార్చుకుని, కాస్సేపు కూర్చుని బడలిక తీర్చుకుంది. సుధాకర్ ఆఫీసుకు వెళ్ళిపోయాడు. గీత వంటింట్లోకి వెళ్ళింది. ప్రమీల అరటికాయలు తరుగుతూంది.

"వదినా? నేను తరుగుతానులేమ్మా" అందిగీత ప్రమీల నుద్దేశించి.

"ఎందుకులే గీతా! నేనే తరుగుతానులే. మళ్ళా ఏ వేలైనాకోసుకున్నావంటే మీ అన్నయ్య నామీద విరుచుకు పడతారు!" లోపలి కోపాన్నంతా పైకి నవ్వుతూనే వెళ్ళగక్కింది ప్రమీల.

గీత చిన్నబుచ్చుకుంది. "నువ్వు మరీను వదినా! మాయింటిలో నేనేం పని చేసుకోవటంలేదా ఏం? నాకేం పనులు చేతకావా వదినా? నేనేం మహారాణినా?"

ప్రమీలకు చెళ్ళున కొరడాపెట్టి కొట్టినట్లయి తెల్లబోయింది.

"అయ్యో! నీకు రావని అన్నానా? చేసిపెట్టేదాన్ని నేనుండగా నీకెందుకు శ్రమ! నువ్వెళ్ళి బడలిక తీర్చుకో గీతా!


శతమూలికాదిలేహ్యము

5 భస్మములు 100 మూలికలు చేరినవి సెగ సవాయి మున్నగు సుఖవ్యాధులు, మేహ బొడ, మచ్చలు, పుండ్లు మాన్పి రక్తం శుభ్రపరచి బలము నరముల పటుత్వం కల్గించును స్త్రీల ఋతుబాధలు అమిత నొప్పి నష్టసంతానము నివారించి సంతానం కల్గించును కేటలాగు, వలసిన ఉచితము

శ్రీ భుజంగరావు వైద్యశాల

తాళ్ళరేవు - తూర్పుగోదావరి.

# రాగమయి

రామాన్ని కాస్త అవతలకు తీసుకెళ్ళి ఆడించినే చాలు" అంది ప్రమీల కూర పోపెడుతూ.

గీతకు ప్రమీల పరిహాసంగా మాట్లాడుతున్నదో, సహజంగా మాట్లాడుతున్నదో తెలియలేదు. రామాన్ని తీసుకుని అవతలగది లోకి వెళ్ళిపోయింది. కిటికీలోంచి అవతల వేపు చూస్తూ గీత ఆలోచనలో పడింది.

వదినకు తనని చూస్తే ఎందుకు గిట్టదో తన కర్థంకాదు. తను చిన్నప్పుడే తలిదండ్రుల నిద్దరినీ పోగొట్టుకున్నది. అందరు అన్నయ్యలూ ఎవరిదారివారు చూసుకుంటే సుధాకరన్నయ్య కనికరించి తన బాధ్యతను నెత్తిని వేసుకున్నాడు. గీతను పెంచటమే కాకుండా కాస్తోకూస్తో చదువుకూడా చెప్పించాడు.

"ఎవరికీ లేని తాపత్రయం మనకెందుకు? మనం పెంచకపోతేమాత్రం ఆపిల్ల పెరగదా యేం? మధ్య మనకెందుకొచ్చిన పీడ" అని విసుక్కుంది ప్రమీల.

సుధాకర్ "ఎవరూ చూడలేదని మనం కూడా దాన్ని వదిలేసేదాని బతుకేంగాను?" అని గీతను తన వద్దకే తెచ్చేసుకున్నాడు.

గీతకు ఐదేళ్ళప్పటినుంచి ప్రమీలే పెంచింది. ప్రమీలకు పిల్లలు పుట్టడం కాస్త ఆలస్యం అయింది. మొదట్లో గీతను తీసుకురావటం ఇష్టం లేకపోయినప్పటికీ రాను రాను ప్రమీల గీతను కన్నకూతురిలా చూసింది. పిల్లలు పుట్టగానే ప్రమీలకు గీత గురించి రకరకాల ఆలోచనలు కలిగాయి. మానవులకుండే సహజగుణాలే ఆవిడకూ వున్నాయి. ఉన్నదీ, లేనిదీ అంతా గీతకే దోచి పెడుతుంటే తన పిల్లల గతేంకాను? ఇదీ ప్రమీలకు పట్టుకున్న బాధ.




కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట. మద్రాసు-14
ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు
మెసర్సు సీతారామ్‌జనరల్‌స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.


గీత అత్తవారికి ఆస్తి పాస్తులేం లేవు. భర్త చేసే గుమాస్తా పనే జీవనోపాధి.

వదిన తనని చిన్నప్పటినుంచి బాగానే పెంచింది. తనకే విషయంలోనూ లోటు రానీయలేదు. పిల్లలు పుట్టినదగ్గరనుంచి వదిన బాగా మారిపోయింది. తనేదో అన్నింటికీ అడ్డమైనట్లు వదిన తనని సూటిపోటి మాటలంటూవుంటుంది. సుధాకర్ అన్నయ్య తన కోసం చాలా ఖర్చు పెడుతున్నాడని, తన వల్లే సంసారమంతా దిబ్బయిపోతున్నదని ఆ సమానం ఏదోవంక పెట్టుకుని దెప్పి పొడుస్తూనే వుంటుంది. చీటికీ మాటికీ విసుక్కుంటూ వుంటుంది. అన్నయ్య ఆ మధ్య మద్రాసు వెళ్తూ తనను ఏం కావాలో అడగమన్నాడు. తను పద్మ కట్టుకున్న చీరలాంటిది కావాలని అడిగింది. అదేమంత ఖరీదైనచీరకూడా కాదు. దానికి వదిన ఏం సమాధానం చెప్పిందో ఇప్పటికీ జ్ఞాపకం!

"నీ ముద్దులన్నీ తీర్చటానికి మా దగ్గర మూటలేం లేవు తల్లీ! రేపొద్దున్న నీకు పెళ్ళయ్యాక మా అన్నయ్యే నీకు కావల్సినవన్నీ కొనిపెడతాడులే గీతా" అంది.

వదిన నవ్వుతూనే అన్నా అందులోని అంతరార్థం తనకు బోధపడకపోలేదు.

తీరా అన్నయ్య ఆ చీర తీసుకొచ్చినవాడు వదిన "నీ కోరిక తీరిందిలేవమ్మా గీతా! చెలెలు కోరితే కొండమీది దేవుడైనా తీసుకొచ్చి నిలబెడతారాయన" అంది. దాంతో తనకి అభిమానం పెల్లుబికి ఆ చీర నక్కడే విసిరేసి "ఆ ప్రమాణం ఎందుకలా ఎత్తి పొడుస్తావు వదినా? నా ఖర్మకాలి తలిదండ్రులు చిన్నప్పుడే దిక్కులేని దాన్ని చేసి పోయ్యారు" అని ఏడ్చేసింది.

వదినకు తను ఏడుస్తుంటే జాలేసింది కాబోలు, దగ్గరకొచ్చి 'సరదాగా అన్నానమ్మా గీతా! దానికి ఏడవటం ఎందుకు?' అని చాలాసేపు సముదాయించింది.

గీత వారంరోజులున్నాక తిరుగు ప్రయాణం కట్టింది. గీత వెళ్ళేరోజున సుధాకర్ ప్రమీలకు ఒక కాశ్మీర్ సిల్కు చీర తీసుకొచ్చి చూపించాడు. నీలిరంగుమీద ఎర్రటి చుక్కలు, అందమైన ఎర్రటి బార్డర్‌తో తళతళలాడుతూ మెరిసిపోతున్నది.

"ఎలా వుంది ప్రమీలా? గీత కిద్దామని కొన్నాను" అన్నాడు సుధాకర్.

"నా కోసం కొన్నారని అనుకోలేదు లెండి. గీతకు ఇస్తే ఇచ్చారు, మధ్య నాకు చూపెట్టటం దేనికి?" అంది ప్రమీల కోపగించుకుంటూ. ఆ సిల్కు చీర మెత్తదనాన్ని చేత్తో తడిమిచూస్తూ ప్రమీల "ఇంత ఖరీదైన చీర! ఏమైనా వళ్ళు తెలిసే ఖర్చు పెడుతున్నారా? పిల్లలు చిన్నవాళ్ళా, వాళ్ళు ఎలా ఎదుగుతారోనన్న జ్ఞానమేలేదు మనిషికి" అని మూతితిప్పుకొంది ప్రమీల.

"ఇందులో అంత వళ్ళు తెలియక ఖర్చు చేయటానికి నా దగ్గర రాసులు రాసులు ఏం మూలటం లేదులే! దానికి నేను పెట్టిన ఖర్చు మాత్రం ఏముంది? పెళ్ళినాడైనా దానికి ఖరీదైన చీర కొని పెటలేకపోయాను. పోనీ పలాడు పోయి అది మనింటికొచ్చింది గదా, దాన్ని ఆమాత్రం సంతోషపెడితే ఏం తప్పే? దానికి మనం తప్ప మరెవరున్నారు? పెట్టినా, కొట్టినా మనమేగా?" అన్నాడు సుధాకర్.

"అవును మరి! అన్నీ నెత్తిన వేసుకున్న వాళ్ళం మనమేయ్యో!" అంది ప్రమీల.

"ఏదో మన సరదాకొద్దీ అవీ, ఇవీ పెట్టుకుంటాంగాని ప్రతిదానికీ ఇలా పద్దులేసుకుంటూ కూర్చుంటే ఎలా ప్రమీలా? అందరికీ బుద్ధిలేదని మనంకూడా వాళ్ళతోపాటు గడ్డి తింటామా చెప్పు" అని విసుక్కున్నాడు సుధాకర్.

ప్రమీల మూతి వంకరగా తిప్పింది "ఆ! మీరే ప్రపంచంలో కల్లా మహా బుద్ధిమంతులు."

ఇంతలో సరోజ గంతులేసుకుంటూ అక్కడికి వచ్చింది. "అమ్మా! అత్తయ్య మా నాకో ఐదు రూపాయలు, తమ్ముడికో ఐదు రూపాయలు యిచ్చిందే" అంటూ తల్లి చేతిలో పది రూపాయలు పెట్టింది మురిసిపోతూ.

"అబ్బో! ఏమిటే ఆ సంతోషం, ఆ కులుకూ! అదేం తెలివి తక్కువది కాదులే! పది రూపాయిలిచ్చి నలబై రూపాయిల చీర లాక్కుపోతున్నది" అంది ప్రమీల.

ప్రక్కగదిలోంచి వెళ్తున్న గీత ఈ మాటలు విని గతుక్కుమంది. ఇక అన్నయ్య ఇంటికి రావల్సివుంటే తను ఇలాంటి మాటలన్నింటినీ సహించక తప్పదని తెలుసుకుని గీత కళ్ళ నీళ్ళు పెట్టుకున్నది.

ప్రమీల గీతకు పసుపు, కుంకుమతోపాటు ఆ సిల్కు చీరకూడా పెట్టింది. గీతకు ఆ చీరను చూసేసరికి వదిన అన్న మాటలు జ్ఞాపకం వచ్చి మనస్సు కలతబారింది.

"ఎందుకమ్మా ఇంత ఖరీదైన చీర! వచ్చినప్పుడల్లా నాకోసం ఎంతో ఖర్చు చేస్తూనే వుంటారు. ఈ చీర నువ్వుంచుకో వదినా. మీరు నాకోసం ఇంత శ్రమపడటమే చాలు. పైగా ఇదికూడా ఎందుకమ్మా?" అంది ఎంతో నొచ్చుకుంటూ.

ప్రమీల ఒకక్షణం స్థాణువులా నిలబడిపోయింది.

"అలాగనకమ్మా గీతా! ఈ చీర తీసుకోకపోతే నామీద ఒట్టు" అంటూ ప్రమీల

చీరను గీత పెట్టెలో పెట్టింది. గీత వెళ్ళిపోయాక ప్రమీలకు ఎందుకో దుఃఖం పొంగుకొచ్చింది. ఎంత ఆపుకుందామన్నా ఆగలేదు.

గీత వెళ్ళిపోయాక కొన్నాళ్ళకు వుత్తరం వచ్చింది. గీతకు వంట్లో నలతగా వుంటున్నదనీ, వాంతులూ, వికారంగా వుంటున్నదనీ...

ప్రమీల ఆ వుత్తరంచూసి చాలా సంబరపడింది. కాని మళ్ళీ అంతలోనే ఈ సారి పురిటికి ఎంత ఖర్చుపెట్టాలో అని భయపడింది ఏమైనా సరే ఈ సారి పురిటికి గీతను తీసుకు రాకూడదని దృఢనిశ్చయం చేసుకుంది ప్రమీల. గీత మొదటి పురిటికి కోలెడంత ఖర్చయ్యింది. మళ్ళా ఆపిల్లాడు పోయాక గీతను తీసుకురావటం, పంపటం అంతా చాలా అయ్యింది. తామేమైనా కామన్న సంపాదులేగాని మరొకటి కాదుగా!

ఇప్పటికైనా మేల్కొనకపోతే తన పిల్లలు విధివీధీ అడుక్కు తిరగాల్సివస్తుంది.

గీతకు ఏడోనెల ప్రవేశించిన దగ్గరనుంచి సుధాకర్ ప్రమీలదగ్గర గీతను తీసుకురావటం గురించి ప్రస్తావిస్తూనే వున్నాడు. ప్రమీల మనస్సు మాత్రం కరగలేదు. కఠినంగానే వుండదల్చుకుంది.

“గీతకు అక్కడ పురుడు పోసేవాళ్ళు ఎవరున్నారని? అత్తగారూవాళ్ళు ఎవరూ లేరయ్యె! మనమే తీసుకొచ్చి పురుడుపోసి పంపితే బాగుంటుంది” అన్నాడు సుధాకర్.

ప్రమీల ఛర్రున లేచింది. “చేతిలో సంచులుంటే అన్నీ బాగానే వుంటాయి. మొదటి సారి పురుడంటే మనకుతప్పదు. కాని ఈ సారికూడా మనం నెత్తి నెట్టుకోవటంలో అర్థమేమీ లేదు. అయినవాటికీ, కానివాటికీ ఇలా పూనుకు తిరగటానికి మనమేమైనా మహారాజులమా చెప్పండి! వాళ్ళే ఎలాగోలా పోసుకుంటారులెండి! కావాలంటే పురుడొచ్చాక మనంవెళ్లి చూసొద్దాం” అంది.

సుధాకర్‌కి ఏంచెప్పటానికీ తోచలేదు. గీతను తీసుకు రాలేకపోయినందుకు మనస్సులో ఎంతో నొచ్చుకున్నాడు.

గీతకు పురిటిరోజులు దగ్గరపడుతున్న కొద్దీ ఎంతో భయంగావుంటున్నది. తనకింకో ఆడతోడైనా లేదు. పోనీ అన్నయ్య యింటికి వెళ్ళిపోదామా అని అనేకసార్లు అనుకుంది కాని అంతలోనే అభిమానం ముంచుకొచ్చేది. ఆ యింట్లో తనస్థానం ఎలాటిదో తనకు వదిన అనేకసారు చూచాయిగా చెప్పనే చెప్పింది. అలాంటిది తనిప్పుడు పిలవని పేరంటంగా వెళితే ఏం గౌరవం వుంటుంది? ఇదే బెంగతో మనస్థిమితం లేక బాధపడిపోతున్నది గీత.



“కడవా చంకాన బెట్టి......”

—చిత్రకారిణి : ఇ. ఎస్. లత.]

“గీతకు ఎలావుందో ఏమో” అనుకునేవాడు సుధాకర్ అస్తమానం.

ప్రమీల చికాకుపడేది “బాగుందండీ మీ కంగారు మరీను! ఆడవాళ్ళకన్నా అన్యాయంగావుంది,” అని.

వున్నట్టుండి గీతభర్తదగ్గరనుంచి వుత్తరం వచ్చింది. గీత ప్రసవించిందని, కొడుకు పుట్టాడని – గీతకు వంట్లో ఏంబాగుండలేదని, ఒకసారివచ్చి చూసి వెళ్ళవలసిందని వ్రాశాడు.

ప్రమీల ఈ వుత్తరంచూసి చికాకుపడింది. “ఇది మహాబాగుంది, అన్నింటికీ మీరు తేరగా దొరికారు! ఇప్పుడు మీరక్కడికి వెళ్ళారా ఎంతఖర్చు! మనిషి అన్నతర్వాత రోగాలురావా, పోవా? దానికి ఇలా కంగారుపడితే ఎలా?”

ఏమైనా సుధాకర్‌కి గీతను చూడాలన్న ఆదుర్దా ఎక్కువైపోయింది. సమయానికి చేతిలో ఎర్రని ఏగానిలేదు. ఎరిగున్నవాళ్లని అప్పడిగి చూసినా లాభంలేకపోయింది. దాంతో వూరుకున్నాడు. కాని రాత్రంతా గీత కెలావుందోనని ఆలోచనతో జాగారం చేశాడు సుధాకర్.

ప్రమీలకూడా రాత్రంతా అటూ, యిటూ దొర్లుతూనేవుంది. గీతను తను చిన్నప్పటినుంచి పెంచటం, అన్నంపెట్టి బడికి పంపటం, గీతపెద్దదై పెళ్ళిచేసుకుని అత్తవారింటికి వెళ్ళటం అన్నీ ఒకదానితర్వాత ఒకటి గిర్రున కళ్ళముందుకువచ్చి నిలచేసరికి ప్రమీలకు మనస్సు అదోలా అయిపోయింది. మర్నాడు లేచి మామూలుగా పనులు చేసుకుంటూనేవుంది కాని నిమిషనిమిషానికీ గీత జ్ఞాపకం వస్తూనేవుంది.

సాయంకాలం సుధాకర్ ఇంటికొచ్చే

(44-వ పేజీ చూడండి)



# ఎంత అందమైన యువతి...

ముట్టుకొంటే కందిపోయే ఆమె లావణ్యము ఏమని చెప్పడం




ఆమె వాడేవి పూల పరిమళముగల యు-డి-కోలోన్ మరియు ఆమె యవ్వన శోభకు రక్షణనిచ్చే సహజ నూనెలతో కూడిన శుద్ధమైన యు-డి-కోలోన్ సబ్బు.

**తాతావారి యు-డి-కోలోన్ మరియు యు-డి-కోలోన్ సబ్బు**

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

TE 7/44

# రాగమయి

(23-వ పేజీ తరువాయి)

పరికి ప్రమీల పెట్టెలో బట్టలు సర్దుకున్నది. కళ్ళు ఎర్రబడి బాగా వాచివున్నాయి.

సుధాకర్ ప్రమీలను చూసి "ఏమిటి ప్రమీలా, ఇదంతా?" అనడిగాడు.

ప్రమీల ముఖం పక్కకుతిప్పి "ఏం లేదూ! గీత దగ్గరకు వెళ్దాం. త్వరగా రిక్షా తీసుకురండి" అంది.

సుధాకర్ ఆశ్చర్యపోయాడు "జబ్బెక్కడిది ప్రమీలా?"

"గొలుసు ఏభై రూపాయలకు తాకట్టు పెట్టాను. అవంతా తర్వాత చెపాగాని ముందు త్వరగావెళ్లి రిక్షా తీసుకురండి" అంది ప్రమీల సుధాకర్ మాట్లాడే అవకాశం యివ్వకుండా.

మంచంమీద నీరసంగా బల్లిలా అంటుకుపోయిన గీతనుచూసి ప్రమీల వెక్కి వెక్కి ఏడ్చేసింది. గీత గుర్తు పట్టలేనంతగా చిక్కిపోయింది. మగతగా మంచంలో పడివుంది.

"ఏమిటిగీతా! ఇలా అయిపోయావు! ఇంత జబ్బుగావుందని నాకు తెలియనే తెలీదే" అంది ఏడుస్తూ ప్రమీల.

గీత మగతలోంచి కొంచెంగా తేరుకున్నాక వదినను చూసి నవ్వింది "ఎందుకలా ఏడుస్తావు వదినా? అదే తగ్గిపోతుంది" అంది.

గీత భర్త సుధాకర్‌తో యిలా చెప్తున్నాడు: "మీకు పరిస్థితి ఇలావుంది అని వ్రాదామంటే గీత వ్రాయనిచ్చింది కాదు. తనగురించి మీరు శ్రమపడటం దానికి చాలా కష్టంగా వుంటుంది సుమండీ! మిమ్మల్ని అనవసరంగా కంగారు పెట్టటం కాని మీరు వచ్చిమాత్రం చేసేదేముంటుందని గీత నన్ను వుత్తరమే వ్రాయనిచ్చింది కాదు. మనసులో ఏం బెంగో చెప్పదు. ఎప్పుడూ దిగాలుగా వుండేది. మెల్లగా మంచంకూడా పట్టింది. రోజూ నూరుకుపైగా జ్వరం వస్తున్నది. మొన్న మరీ కంగారుచేస్తే నేనే గీతకు తెలీకుండా మీకు వుత్తరంవ్రాశాను. డాక్టరు వచ్చి మందులు యిస్తూనే వున్నాడు కాని గుణం కనిపించటం లేదు"

ప్రమీల రాత్రింబవళ్ళు గీత మంచాన్నే అంటిపెట్టుకుని డాక్టరు చెప్పినట్లల్లా ఆచరిస్తున్నది. సరోజ, సుధాకర్ రెండుమూడు రోజులుండి ఆఫీసుకు సెలవులేక పోవటం మూలాన వెళ్ళిపోయారు. గీతకు ఇంక ఫర్వా లేదు అని నిబ్బరంగా అనుకోవటానికి నెలరోజులపైనే పట్టింది. ఈ నెల రోజులు ప్రమీలకి కంటిమీద కునుకు లేదు. గీతచేత సకాలంలో మందులు త్రాగించటం, ఆహారం యివ్వటం—ఇదే ప్రమీల పని.

గీత భర్త డాక్టరుకు ఫీజు చేతిలో పెడుతున్నప్పుడు డాక్టరు "ఇందులో నేను చేసింది కొద్దిగానే వుంది. మీరు నాకిచ్చే ఫీజులో సగం ప్రమీలగారికికూడా ఇచ్చుకోవాలిందే. సమయానికి ఆవిడగనుక రాకపోతే పరిస్థితులిలా వుండేవేకాదు," అన్నాడు.

ప్రమీల గీత బ్రతికి బట్టకట్టినందుకు భగవంతుడికి మనస్సులో వే ధన్యవాదాలర్పించుకున్నది. ప్రమీల తను తెచ్చినదాంట్లో కానీ మిగల్చకుండా అంతా గీత కోసమే ఖర్చు పెట్టేసింది.

కొన్నిరోజులు గడిచాక ప్రమీల గీతభర్త దగ్గరకు వెళ్ళి "అన్నయ్యా! గీతను నాతో పంపించండి! కొద్దిరోజులు విశ్రాంతి తీసుకుని వచ్చేస్తుంది," అంది నెమ్మదిగా.

గీత భర్త మొదట్లో అందు కంగీకరించలేదు.

"ఈ పరిస్థితిలో గీతను కదపటందేనికి? మీరే మరో నాలుగురోజులుండి దాని ఆరోగ్యం చక్కబరిచి వెళ్ళాలని మరీ మరీ ప్రార్థిస్తున్నాను."

ప్రమీల కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ "నేను తప్పులేవైనా చేసివుంటే వాటికి ఇంకేదైనా శిక్ష విధించు అన్నయ్యా! అంతేగాని గీతను తీసుకువెళ్ళటంలో మాత్రం నాకు అడ్డుచెప్పకు," అంది.

గీత, పాపాయి, ప్రమీల అంతా బయల్దేరి వెళ్ళిపోయారు. ప్రమీల గీతను ప్రత్యేకంగా ఒక గది ఏర్పాటు చేసింది. అందులో అన్ని సదుపాయాలు అమర్చింది. వంటపని నిమిషంలో ముగించుకుని గీత దగరకు వచ్చేసేది. తీరిక వున్నప్పుడు సుధాకర్ గీతదగ్గర కూర్చుని కబురు చెప్పేవాడు.

గీత బాగా కోలుకుంటున్నది......

ప్రమీల పనంతా పూర్తి చేసుకుని గీత దగరకు వచ్చింది. బత్తాయి పళ్ళరసం తీసి గీత కందించింది.

గీత గ్లాసు అంది పుచ్చుకుంటూ "నువ్వు మనిషివి కావు వదినా, దేవతవు" అంది ప్రమీలకేసి నిదానంగా చూసి.

"అవును. మనిషిని కాను. కేవలం పశువును. నాలో మానవత్వం సమయానికి మేల్కొనకపోతే నిన్ను పోగొట్టుకునే దాన్నే" అనుకుని ప్రమీల గాఢంగా నిట్టూర్చింది. "అవును వదినా! నువ్వు నిజంగా దేవతవే. సందేహంలేదు!" అంది గీత మరోక్కసారి బిగరగా. ★

# మోసం గెలిచింది

(29-వ పేజీ తరువాయి)

నా నోటు తీసికెళ్లి ఎక్కడివో దొంగ కరెన్సీనోటు తెచ్చి నాకంటగట్టి ఉండవచ్చును. పేచీవస్తే రామ రామ నేనేపాపం ఎరగనంటాడు. ఆ క్షణంనించి వాకీనోటు మార్చెయ్యాలని చిత్తు బయల్దేరింది. ఎక్కడికెళ్ళి మారుద్దాం. పోనీ యీరోజంతా ఎటు తిరిగి చెడనేచెడింది. ఇప్పటికైనా శుభ్రంగా సినిమాకిపోతేసరి. తీరిపోతుంది. నోటు మారటం జరుగుతుంది. లక్షణంగా కాలక్షేపమూ అవుతుంది అని నిర్ణయించుకున్నాను. చూశారా అనుమానమనేది ఎంత దుష్టపు ఆలోచన పైకితెస్తుందో.

టయిమయింది. వెనువెంటనే డ్రస్ చేసుకుని సినిమాకి వెళ్ళను దగ్గరగావున్న హాలుకి. అక్కడేదో హిందిపిక్చరు. నాకు పిక్చరు అర్థంకాదు హిందిరాదుగనుక. రాకపోతే రాకపోయిరి పోనిద్దూ. మెల్లిగా ఒక పది రూపాయలనోటు బయటికితీసి బుక్కింగ్ లోకి చెయ్యిపోనిచ్చి "ఒకథౌండీ" అన్నాను. టిక్కెటు చేతులోకొచ్చింది. నోటుమారింది. వెనక్కి తిరిగి చూదునుగదా, శంభుదాసు, వైకుంఠం కనిపించారు.

"ఏరోయ్ మీరుకూడా సినిమాకొస్తున్నారా ఏమిటి?...అన్నట్లు మధ్యాహ్నం రాలేదేం?" అన్నాను.

"అదిసరేగాని......వీరయ్యకి, నువ్వు, యివాళ, ఉదయం, పదిగంటలకి ముప్పై రూపాయలు యిచ్చావా?" అన్నాడు వైకుంఠం.

"నిజంగా చెప్పు......నువ్వేనా యిచ్చింది......వీరయ్యకి, యీ నువ్వేనా డబ్బిచ్చింది?" అన్నాడు శంభు.

నాగుండె గుభేలుమంది, ఏదో మోసం జరిగివుంటుందని తోచడంవల్ల.

"అల్లా మాస్తావేరా? వీరయ్యకి డబ్బిచ్చావుట్రా అంటుంటే" అని తగులుకున్నాడు వైకుంఠం.

"అవును యిచ్చాను."

"నిన్నేంచెయ్యాలిరా యిప్పుడు?"

"ఏం?"

"వీరయ్యకి వాజమ్మలో డబ్బు అప్పివ్వవని నువ్వేగదట్రా మొన్నన్నది, శపథాలతో కూడాను."

"అరె...వాడిపెళ్ళానికి ధనుర్వాతమొచ్చి ప్రాణం మీదకొచ్చిందని వాడేడుస్తుంటే ఏంచెయ్యమంటావు యివ్వక. అన్నాననుకో నువ్వు చెప్పినట్టుగూడా యిదివరలో."

"ఎవరికిరా ధనుర్వాతం? ధనుర్వాతం వచ్చింది వీరయ్య పెళ్ళానికి కాదు. వీరయ్యకే. మన్న మమ్మల్ని ముంచావుగదరా!"

"మీకేమొచ్చిందిప్పుడు—"

"ఏమేమిటి......ఏబ్రాసిపనిచేసి. వాడి మాటలు తెలియవుట్రా నీకు. ఏమన్నాడు అసలు నీదగరకొచ్చి?"

అంతా చెప్పేను. వీరయ్య సంగతి వాళ్ళక్కూడా తెలుసు గనుక వాళ్ళేమీ నవ్వలేదు.

"అసలు సంగతేమిటో చెపుదురూ ముందు" అని వేడుకున్నాను.

"చెప్తాంలే ముందు హాల్లోకిపద. సీట్లు దొరకవు," అని నన్ను నెట్టుకుంటూ లోపలికి గుంజుకెళ్లేరు.

సినిమా మొదలెట్టడానికి యింకో అయిదు నిముషాలుంది గనుక. వైకుంఠమే మొదలెట్టి చెప్పేడు — ప్రొద్దున్నే వీళ్లిద్దరున్నూ, వీరయ్య కలిసి రోడ్డుమీద తారసపడ్డారుట. "డబ్బులు కావాల్సవచ్చాయిరా. రఘురాం దగ్గరికి వెళ్లాలనుకుంటున్నాను," అన్నాట్ట వీరయ్య. "వాడు (నేనన్నమాట) నీకు చచ్చినా డబ్బివ్వడు" అన్నారుట వీళ్లిద్దరూ. "మరి ఎట్లా...అవసరమోయ్ ఏదో పాడివేసి కొట్టకొస్తా" అని వీరయ్య ఎగిరేడుట. "నువ్వు నాలికపీక్కున్నా నరేదమ్మిడీ పుట్టాలేవ్. నువ్వు తీసుకురా మేము చెవ్వు తెగోయించుకోపోతే అప్పుడను" అని వీళ్లన్నారుట. "ఏమిరోయ్ వీరయ్యంటే మీకుఅని నటులేదే. సాధించుకొస్తేనే ఒప్పుకోండి" అని వీరయ్య. ఇలాగే పందెంఅంటే పందెం అని పంతాలు పెచ్చిపోయేదాకా వచ్చి "నేను తీసుకురాలేకపోతే వీరయ్య నేగా" దని వీరయ్య పట్టుబట్టేడుట.

"అయితే ఒక్క షరతు. మనమిలా అనుకున్నామని రఘురాందగ్గర చెప్పకు. మామూలుగా నీఆచారంప్రకారం బొంకి పట్టుకురా చూద్దాం' అని ఏవో పందేలుగూడా వేసుకుని అక్కడనుంచి ఎవరిదోవన వాళ్ళు విడిపోయేరుట. సాయంత్రం నాలుగయేసరికి నాదగ్గరనుంచి పట్టికెళ్ళిన ముప్పై వీళ్ళకి చూపించి వెళ్ళమొహం మాడగొట్టేడుట. "కావలిసే రఘుని కనుక్కొండిపోయి— ఏరోయ్ వీరయ్యమాటంటే మీకేమి తెలిసినట్టులేదు. మనకు డబ్బే పుటనుట్రా" అని గదమాయించి వీరయ్య చెక్కేడుట.

వైకుంఠం యిలా చెప్పేసరికి నాకు వీరయ్యమీద అసహ్యంవేసింది. వాడి అఘాయిత్యానికి ఆశ్చర్యంకలిగింది. ఇంతలో చటుక్కున ఒక్క విషయం స్ఫురించింది.

జేబులోని మిగతా రెండుపదిరూపాయల నోట్లు తీసి చూశాను. అవి నేనిచ్చినవే. ఊసుపోక నిన్న పెన్‌తో వాటిమీద వేసిన మాతిమ్మిడి పరీక్షనెంబరు వాటిమీద వుండనే వుంది! ★


## కల్లికోట కాలేజి లాటరి

టిక్కట్టు 1 కి 1-15 న. పై. పోస్టేజితో
ఘన ప్రయిజు రు. 55,000
ముగింపు: 2 2-59 * కలుపు: 23.2-59
కలుపునకు స్వయముగా వెళ్ళుచున్నాను.
నేడే మీ టిక్కట్లకు M. O. పంపండి.
బొగ్గవరపు సోమేశ్వరరావు, కాకినాడ.